# దేవుని ప్రజలు ఒక్క శరీరంలా కలిసి పనిచేస్తారు

**ప్రార్థన :** "ప్రియమైన దేవా, ప్రతి ఒక్కరు తాము చేయగలిగిన పనిచేస్తూ ఒకరికొకరు పరిచర్య చేయడానికి మరియు ఒక వ్యక్తి శరీరంలోని వివిధ అవయవాలవలె పని చేయడానికి పిల్లలకు ఈ అధ్యయనం సహాయపడేలాచేయండి"

పిల్లలు వయసులు మరియు మీకు అందుబాటులోఉన్న సమయాన్నిబట్టి తగిన కార్యక్రమాలను క్రిందివాటి నుండి **ఎన్నుకొండి.**

"పజిల్"లోని ముక్కలన్నింటిని ఒకచోట చేర్చి **పటం తయారుచేయండి.**

- ఒక పెద్ద కాగితంపై ఒక చిన్నబిడ్డ పటం గీయండి (అది ఎంత పెద్దదైతే అంత మంచిది)



- తర్వాత ఆ పటాన్ని ముక్కలుగా కత్తిరించి ఒక్కొక్క బిడ్డకు ఒక ముక్కనివ్వండి. పిల్లలు ఆ ముక్కలన్నింటిని కలిపి తిరిగి పటాన్ని తయారుచేయాలి, ఈ పనిలో పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయం చేయాలి.
- ఒక వేళ పిల్లల సంఖ్య తక్కువగా ఉంటే, ఆ పటాన్ని కత్తిరించి ముక్కలను ముందుగానే గదిలో అక్కడక్కడ దాచిపెట్టాలి. పిల్లలు వాటిని వెదికి పట్టుకోవాలి.
- ఒకవేళ ఎక్కువ మంది పిల్లలుంటే చాలా పటాలను కత్తిరించి వేరువేరుగా ఉంచండి. పిల్లలను వేరువేరు గుంపులుగా విభజించి ఒక్కొక్క గుంపుకు ఒక పటాన్ని తయారుచేసే పని ఇవ్వాలి.
- ప్రతిబిడ్డ తన చేతిలోని కాగితం ముక్కను పటంలో ఉంచవల్సిన చోట ఉంచుతూ దేవుడు తననేం చేయాలని కోరుతున్నాడో చెప్పాలి. ఉదాహరణకు, తల్లిదండ్రులకు లోబడడం, దేవునిలో నమ్మకముంచడం, దేవున్ని ప్రేమించడం, ఇతరులను ప్రేమించడం శత్రువులను క్షమించడం, ఒకరికొకరు పరిచర్య చేయడం, ఇవ్వడం, ఇతరులకు యేసును గూర్చి చెప్పడం, ఆరాధన, ప్రార్ధన, బైబిల్ ధ్యానించడం మొదలైనవి.
- చిన్న పిల్లలు కూడా దేవుడు తమనేం చేయాలని కోరుతున్నాడో ఆలోచించడానికి పెద్దపిల్లలు సహాయం చేయాలి.

**ఒక పెద్ద బిడ్డగానీ లేదా టీచర్‌గానీ** 1 కొరింథి 12:4–26లో వర్ణించబడిన "శరీరం" యొక్క ఉదాహరణను వివరించండి.

- మనం మన సంఘాన్ని శరీరం అని ఎందుకంటామంటే మనందరం మన ప్రభువైన యేసు క్రీస్తుకు చెందినవారం ఆయన మన శిరస్సు మనమాయన శరీరం.
- దేవుడు తన సంఘంలోని విశ్వాసులు ఒకరినొకరు సేవించుకోవడానికి వారికి వేరువేరు విధులను అప్పగించాడు.
- వేరువేరు విధులను నిర్వర్తించే విశ్వాసులంతా ఒకే శరీరంతో వివిధ పనులను సమన్వయంతో కలిసి పనిచేసే అవయవాల వంటివారు.

మనమందరం శరీరంలోని అవయవాలవలె ఎలా కలిసి పనిచేస్తామో తెలిపే ప్రశ్నలడగండి. *(ప్రతి ప్రశ్న తర్వాత జవాబు సూచించబడింది)*

- సహవాసంలో విశ్వాసులు నిర్వర్తించే వేరువేరు విధులేవి? *(8–10 వచనాలు చూడండి)*
- ప్రతి ఒక్కరికి ఆత్మవరాలనెవరిస్తారు? *(11వ వచనం)*
- క్రీస్తునందు విశ్వాసముంచే వారికి పరిశుద్ధాత్ముడు దేనిలో బాప్తీస్మమిస్తాడు? *(12–14 వచనాలు)*
- ఒకవేళ శరీరమంతా కన్నే అయితే ఏంజరుగుతుంది? *(17వ వచనం)*

- శరీరంలో భాగమైన ఒకవ్యక్తి శ్రమపడినా లేక గౌరవం పొందినా మనమేం చేస్తాం? *(26వ వచనం)*

  అవయవాలు ఒకదానితో ఒకటి సహకరించి పనిచేసినట్టుగా విశ్వాసులు కలిసి మెలిసి పనిచేయకపోతే శరీరం ఏవిధంగా తన విధులు నిర్వర్తిస్తుందో పిల్లలు చూపించాలి.

- దేవుని సువార్తను ఇతర ప్రాంతాలకు తీసుకొని వెళ్ళేవారు క్రీస్తు శరీరానికి "పాదాలు" అని వివరించండి. తర్వాత "ఒకవేళ ఈ రెండు పాదాలలో ఒకటి పనిచేయకపోతే శరీరం ఎలా నడుస్తుందో చూపించండి" అనాలి (పిల్లలు కుంటుతూ నడిచి చూపించాలి).
- అలాగే కళ్ళ విషయంలో కూడా చేయండి (దేవుడు మనలను ఏం చేయాలని కోరుతున్నాడో చూడగలవారు "కళ్ళు" అన్నమాట).

  1 కొరింథి 12లోని ముఖ్యమైన భాగాలను నాటికగా ప్రదర్శించండి.

- ఆరాధన నడిపించే ముఖ్యనాయకున్ని సంప్రదించి, పిల్లలు ఈ నాటికను పెద్దల ముందు ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడండి.

  ఒక పెద్ద అబ్బాయి దేవునివలె మాట్లాడాలి.

  టీచర్గానీ లేదా ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి "టీచర్" పాత్ర ధరించాలి.

  మిగిలిన పిల్లలు పాదాలు, చేతులు, కళ్ళు మరియు చెవుల పాత్ర ధరించాలి.

**టీచర్ :** 4–13 వచనాలను వివరించి ("దేవుని ఆత్మ") ఏమంటున్నాడో వినండి అనాలి.

**దేవుని స్వరం :** "రండి శరీరంలో భాగంకండి. నేను మీకు బాప్తీస్మమిచ్చినప్పుడు మిమ్మల్ని క్రీస్తు శరీరంలో భాగంగా చేస్తాను. మీ మీ విధులు నిర్వర్తించడానికి కావల్సిన సామర్థ్యాలనిస్తాను. ఈ ఆత్మవరాలను ఒకరికొకరు పరిచర్యచేయడానికి ఉపయోగించండి."

**పాదాలు, చేతుల, కళ్ళు మరియు చెవులు :** వలయాకారంలో నిలబడి ఒకరి చేతులొకరు పట్టుకోవాలి ఒకసారి గుండ్రగా తిరగాలి. ఒకవేళ గుంపు పెద్దదిగా ఉంటే చిన్న చిన్న వలయాలు ఏర్పరచండి.

**టీచర్ :** 14–21 వచనాలు వివరించండి. తర్వాత ఈ రెండు సోమరి పాదాలు ఏమంటున్నాయో వినండి అనాలి.

**పాదాలు :** వలయాన్ని వదిలివేసి. ఈ విధంగా అరవండి, "మా పాదాల గూర్చి ఎవరు పట్టించుకోరు. అందుకు మేము ఉండము! బయటకు వెళ్ళిపోతాం." "నేను చేయినైతే చక్కగా పనిచేస్తాను. చేయిని కాకపోతే పనిచేయలేను (అంటూ వలయంలో ఉన్నవారు పడిపోవాలి)

**చెవులు :** (కోపంగా) "నేను కేవలం చెవినే!"

"నేను కన్నునైతే బాగుండేది" (వలయంలో నుండి బయటికెళ్ళిపోవాలి)

**చేతులు :** "నేను చేతిని అందరికంటే చాలా ప్రాముఖ్యమైన దాన్ని"

"నాకు మీ అవసరం లేదు" వలయంలో నుండి వెళ్ళిపోవాలి.

**కళ్ళు :** "నేను కన్నును! నాకు నీవసరంలేదు ముక్కూ!"

"నీవు లేకున్నా నేను చక్కగా చూడగలను" (అంటూ వెళ్ళిపోవాలి)

**టీచర్ :** 22–26 వచనాలు వివరించి"పరిశుద్ధాత్ముడు ఏమంటున్నాడో వినండి అనాలి.

**దేవుని సర్వం :** "మీరందరూ తిరిగి వలయంలోకి రండి దేవుడు మీలో ప్రతి ఒక్కరిని ఉపయోగించుకొంటాడు."

**పాదాలు, చేతులు, కళ్ళు మరియు చెవులు :** మళ్ళీ చేతులు కలిపి వలయంగా ఏర్పడి ఒకసారి గుండ్రంగా తిరగాలి.

**టీచర్ లేదా ఒక పెద్ద బిడ్డ :** నాటిక ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి. ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే వారు పెద్దలను ప్రశ్నలు కూడ అడగవచ్చు.

**చర్య :** మనకున్న వివిధ ఆత్మవరాల ద్వారా మనం ఒకరికొకరం పరిచర్యచేసుకొనే విధానాలేమిటో చెప్పమని పిల్లలను మరియు పెద్దలను అడగండి.

ఒక "చేయి" **పటం గీయాలి.** వారాపటాలను ఆరాధన సమయంలో పెద్దలకు చూపిస్తూ శరీరంలోని వివిధ అవయవాలవలె మనం ఒకరికొకరం పరిచర్య చేసుకోగలుగునట్లు దేవుడు మనకు విభిన్నమైన సామర్థ్యాలనెలా ఇస్తాడో అవి వివరిస్తున్నాయని చెప్పాలి.

**కంఠత వాక్యం :** చిన్న పిల్లలు గలతీ 5:13 మరియు పెద్ద పిల్లలు ఎఫెసి 4:15–16 కంఠస్థం చేయాలి

**కవిత :** కీర్తన 100లోని ఐదు వచనాలను ఐదుగురు పిల్లలు ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున కంఠత చెప్పాలి.

**పెద్ద పిల్లలు :** మనం ఒకే శరీరంలోని అవయవాలమై ఎలా కలిసి పనిచేస్తామో వివరిస్తూ కవితలు, పాటలు లేదా నాటికలు వ్రాయవచ్చు.

**ప్రార్థన :** "ప్రియమైన దేవా, మా సహవాసంలో ప్రతి ఒక్కరికి చేయడానికి ఒక పనినప్పగించినందుకు వందనాలు. మేం ఒకరికొకరం పరిచర్య చేసుకోవడానికి మాకు సహాయంచేయి మేం ఇతరులకన్నా ప్రాముఖ్యమైనవారం లేదా విలువైనవారం అని ఆలోచించే ఆలోచన విధానం నుండి మమ్మల్ని తప్పించండి. ప్రతి విశ్వాసీ నీకు విలువైన వాడేనని జ్ఞాపకముంచుకోవడానికి మాకు సహాయం చేయి."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net